విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 21, జూన్ - 2024 4 పేజీలు

ఆదాల ప్రభాకర్‌రెడ్డి పెద్ద మోసగాడు

ముఖ్య అనుచరుడు వైవి రామిరెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు రూరల్ వైసీపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చేతిలో ఓటమి చెందిన ఆదాల ప్రభాకర్రెడ్డిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు ఆయన అనుచరుడు, వైసీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వై.వి.రామిరెడ్డి. ఆదాల ప్రభాకర్ రెడ్డి ఓ మోసగాడు అని, పెద్ద మనిషి ముసుగు వేసుకున్న ఓ నయవంచకుడని విమర్శించారు. బుధవారం దానికి సం భందించి ఓ లేఖను రామిరెడ్డి స్వయంగా విడుదల చేశారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన ప్రజా నాయకుడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అని కొనియాడారు. అంతే కాకుండా ఆయన తనకు గత 40 ఏళ్ల నుండి మిత్రుడని గుర్తు చేశారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిపై గత 16 నెలలుగా తనతో ఆదాల ప్రభాకర్ రెడ్డి దుష్ ప్రచారం చేయించారన్నారు. వ్యక్తిత్వ హననానికి కూడా పాల్పడే కుట్ర చేశారన్నారు. కోటంరెడ్డిపై దుష్ ప్రచారం చేయడం మంచిది కాదన్నారు. తాను అనేక మార్లు ఆదాల ప్రభాకర్ రెడ్డికి చెప్పినా వినకపోగా అది. కారాన్ని అడ్డు పెట్టుకుని తనను భయభ్రాంతులకు గురి చేశారని వైవీ రామిరెడ్డి లేఖలో ఆరోపించారు. ప్రస్తుతం తనకు జ్ఞానోదం అయిందని, లేఖ ద్వారా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని బహిరంగ క్షమాపణలు కోరుతున్నట్లు రామిరెడ్డి పేర్కొన్నారు. తన కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలను గాలికి వదిలేసి ఆదాల ప్రభాకర్ రెడ్డి పరారయ్యాడని, ఆయన రాజకీయాలకు అర్హుడు కాదని వైవీ రామిరెడ్డి విమర్శ చేశారు.

ఆర్అండ్‌బి అతిథి గృహాన్ని వినియోగంలోకి తెండి :కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :ఆత్మకూరులోని రహదారులు, భవనముల శాఖకు సంబంధించిన ఆర్అండ్ బిఅతిది గృహానికి మరమ్మత్తులు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకు రావాలని కలెక్టర్హరినారాయణన్ అధికారులకు సూచించారు. గురువారం ఆత్మకూరులోని ఆర్అండ్ బి అతిధి గృహాన్ని ఆర్డీవో మధులత, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కలెకర్ పరిశీలించారు. ఆర్అండ్‌బి అతిధి గృహానికి ప్రహరీ, గదులకు సీలింగ్, పెయింటింగ్ ఇతర పెండింగ్ పనులను చేపట్టాలని సూచించారు. భవనం ఆవరణలోని చెత్తా చెదారాన్ని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచా లన్నారు. ఆర్ అండ్ బి అతిధి గృహానికి అవసరమైన అన్ని సౌకర్యాలను సమకూర్చి భవనాన్ని పూర్తిస్థాయిలో వినియో గంలోకి వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. తొలుత ఆత్మ కూరులో నూతనంగా నిర్మించిన రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆర్డీవో చాంబర్, సిబ్బంది విధులు నిర్వహిస్తున్న గదులను పరి శీలించి పలుసూచనలు చేశారు. కలెక్టర్ వెంట ఆర్డీవో మధులత, ఆర్అండ్ బి ఈఈ మురళీకృష్ణ, డిఈ మదన్ కుమార్, ఏఈ అనిల్ తదితరులు ఉన్నారు.

నాపై దుష్ప్రచారానికి కోట్లు ఖర్చా..!

ఆ మొత్తాన్ని పేద విద్యార్థులకు వెచ్చించుంటే బాగుండేది : ఎమ్మెల్యే కోటంరెడ్డి

విశాలాంధ్రబ్యూరో నెల్లూరు: రెండు కోట్లు పెట్టి వ్యక్తి గతం గా నాపై దుష్ప్రచారం చేశాడు ఆదాల సమాధానం చెప్పాలి వ్యక్తిగతంగా నన్నుమానసికంగా హింసించారు. ఆదాల మోస గాడు, నయవంచకుడని ఆపార్టీనేత ఆదాల ప్రభాకర్ రెడ్డి కుడి భుజంగా ఉన్నటు వంటి వైవి రామిరెడ్డి స్వయంగా అంగీకరించారు. నా కుటుంబాన్ని ఛిద్రం చేయాలని చూశారని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనాయకులపై ధ్వజమెత్తారు. ఇంతదారుణంగా ప్రవర్తించిన ఆపార్టీ నాయకులు ఎన్నికల్లో గెలవలేక ఈవీఎంలపై నెపంనెట్టుతున్నారన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గురువారం విలేకరుల సమా వేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయబోతు న్నాను. నాగెలుపు అతి కీలకమైన గెలుపు. అన్ని శక్తులు ఒక్కటై పద్మవ్యూహంలో ఇరికించాలని అను కున్నారు. రాజకీయంగా బూడిద చేస్తాం అన్నారు. కానీ ప్రజలు స్పష్టమైన తీర్పుఇచ్చారు. గత రెండు సార్లు కంటే ఈ సారి ఎక్కువ మెజార్టీ ప్రజలు ఇచ్చారు. ప్రమాణ స్వీకారం తర్వాత అన్ని శాఖల మంత్రులని కలిసి రూరల్ అభివృద్ధికికృషి చేస్తా. రాజకీయాల్లో గెలుపుఓటములుసహజం.గెలిచాం అని విర్ర వీగినా ఓడామని వెనకడుగు వేసినా పతనం ప్రారంభమైందన్నారు. కనీసం ప్రతిపక్ష హెూదా కూడా వైసీపీకి ప్రజలు ఇవ్వలేదన్నారు. వైసీపీఓటమితర్వాత వైసీపీ నేతలు ఈవీఎంలది తప్పు అంటున్నారు .ఓటమికి కారణాలు చూసుకోకుండా ఈవీ ఎంల మీద ఆరోపణలు చేస్తు న్నారు. ఈవీఎంలు ట్యాపరింగ్ జరిగితే బీజేపీకి ఎందుకు సీట్లుతగ్గుతాయి? అయోధ్య ఉన్న ప్రాంతంలో బీజేపీ ఓటమి ఎం దుకు జరుగుతుంది. తమిళ నాడులో అన్నా డీఎంకే కూడా ఓడిపోయారు. రాజంపేటలో మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ఓటమి చవిచూడలేదాకడప పార్ల మెంట్‌లో వైసీపీఎలా గెలుస్తుంది. ట్యాపరింగ్ జరిగి ఉంటే ఇవన్నీ జరుగుతాయా?108 శాసనసభ స్థానాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. ఎలాంటి పొత్తులు లేకుండా టీడీపీ పోటీ చేసింది. బ్యాలెట్ పేపర్లలోనే ఆ ఎన్నికలు జరిగాయి.అధికారంలో ఉన్న 3 గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో వైసీపీ ఎందుకు ఓడిపోయింది. 2019లో వైసీపీ 151 స్థానాలు గెలిస్తే అప్పుడు జగన్ నా కష్టమే అన్నారు.ఎవరి శ్రమ లేదన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలవల్ల ఒడ పోయామని జగన్ చెప్పాల్సింది.ఎక్కడ మాజీ ఎమ్మె ల్యేలు తిరుగుబాటు చేస్తారోనని నోరులేని ఈవీ ఎంలపై పడ్డారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వైవీ రామిరెడ్డి ఆదాల ప్రభాకర్ రెడ్డి మోసగాడు అని ప్రెస్ రిలీజ్ చేశారు. రెండు కోట్లుఖర్చుపెట్టిసోషల్ మీడియాని నామీద వదిలి.నా కుటుంబపైన నా పైన చాలా అసత్య, దుష్ప్రచారం చేయించారు. ఆరోజు నేను ఏమి మాట్లాడలేదు. మాట్లాడలేక కాదు. రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలు చేసిన వారు పతనం అవుతారు.రెండు కోట్లు కాదు.20 కోట్లుపెట్టి

2

నెల్లూరులో భారీ అగ్నిప్రమాదం

పది ఇళ్ళు దగ్ధం, దివ్యాంగురాలు సజీవ దహనం

మంత్రి నారాయణ ఆర్థిక సహాయం

ఘటన స్థలానికి చేరుకున్న మాజీ మేయర్ అజీజ్

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్: మంటల్లో కాలి దివ్యాంగు రాలైన బాలిక సజీవ దహనం అయింది. ఈ హృదయ విదారకమైన సంఘటన నెల్లూరు రంగనాయకులపేట బర్మా షెల్ గుంటలో చోటుచేసుకుంది. గ్యాస్ సిలిండర్ల పేలి పది ఇళ్ళు దగ్ధమయ్యాయి. మంటలనుంచి బయటకు వెళ్లే తావు లేక దివ్యాంగురాలు అయిన బాలిక అగ్నికి ఆహుతి అయింది. ఒక ఇంట్లో నుంచి మంటలు ఎగిసిపడ్డాయి. చుట్టు పక్కల వారు వెళ్లి మంటలు ఆర్పేందుకు ప్రయత్నిం చారు. అప్పటికే 10 ఇళ్లు పూర్తిగా అగ్నికాహుతయ్యాయి. దివ్యాంగురాలు అయిన బాలిక నాగలక్ష్మి (12) మంటల్లో చిక్కుకొని బయటకు రాలేక అగ్ని కీలలకు ఆహుతయింది.

మంత్రి నారాయణ దిగ్భ్రాంతి

అగ్ని ప్రమాదం సంఘటనపై మంత్రి నారాయణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మాజీ మేయర్ అజీజ్‌ను సంఘటన స్థలానికి పంపారు. మంత్రి నారాయణ ఆదేశాలతో అజీజ్ బర్మాషెల్ గుంటకు చేరుకుని అగ్ని ప్రమాద బాధితులను పరామర్శిం చారు.మంటలకు ఆహుతైన బాలిక కుటుంబాన్ని పరా మర్శించారు. అగ్ని బాధిత కుటుంబాలకు మంత్రి నారా యణ రూ.10వేలు అందజేశారు. మృతురాలి కుటుంబానికి 30 వేల రూపాయలు అందజేశారు. మంత్రి సొంత నిధుల నుంచి బాధితులకు ఆర్థిక సాయం అందజేశారు.

పొగాకు రైతులకు అండ - ఇంటూరి నాగేశ్వరరావు

27 వ నెంబర్ వేలంకేంద్రంలో కొనుగోళ్ళు పరిశీలన

రైతుసమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని హామీ

ధరల విషయంలో సానుకూలంగా వ్యవహరించాలని కంపెనీ ప్రతినిధులకు సూచన

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను, తోటి శాసనసభ్యులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగే శ్వరరావు తెలిపారు. కందుకూరు పట్టణం,పామూరు రోడ్డులో గల 27వ నెంబర్ పొగాకు వేలం కేంద్రంలో పొగాకు కొనుగోళ్ళను గురువారం ఆయన పరిశీలించారు. పలువురు రైతులతో మాట్లాడి కష్టసుఖాలు తెలు సుకున్నారు. తరువాత వేలంకేంద్రం సూపరింటెండెంట్ కార్యాలయంలో అధికారులు, కంపెనీ ప్రతినిధులు, రైతు ప్రతినిధులతో ఎమ్మెల్యే చర్చిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కౌలు, కూలీల రేట్లు, ఇతర ఖర్చులు విపరీ తంగా పెరిగిపోయాయని... అం దుకు తగ్గట్లుగా కంపెనీ ప్రతినిధులు కూడా సానుకూలంగా వ్యవహరించి గిట్టుబాటు ధర లభించేలా రైతులకు సహకరించాలని కోరారు. అను మతికి మించి పండించిన కొనుగోళ్లు విషయంలో, కర్ణాటకలో అపరాధ రుసుము ఉండదని, మన రాష్ట్రంలో కూడా అలాగే రైతులకు మేలు జరిగేలా బోర్డు ఉన్నతాధికారుల

2

నీట్ ఫలితాలపై సమగ్ర విచారణ జరిపించాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని వీఆర్‌సీ సెం టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఈనెల 4న విడుదలైన నీట్ ఫలితాల పైన సమగ్ర విచారణ జరిపించాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఏఐ ఎస్ఎఫ్ రాష్ట సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ దేశంలో వైద్యవిద్యకు ప్రతిష్టాత్మ కమైననీట్ప రీక్షల ఫలితాలపై అనేక రకాల అనుమానాలు వ్యక్తం అయ్యే విధంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్‌టీఏ ఫలితాలు విడుదల చేసిందని అన్నారు, నీట్ పరీక్షలకు 24 లక్షల మంది దేశవ్యాప్తంగా అప్లై చేసుకుంటే అం దులో 23.33 లక్షల మంది హాజరయ్యారని వాటిలో దేశవ్యాప్తంగా ఆల్ ఇండియా ర్యాంక్ 67 మంది విద్యార్థులకు వస్తే అందులో ఇక రెండోది, టాప్ స్కోర్ సాధించిన ఆరుగురు విద్యార్థులు హరియాణాలోని జఝర్‌లోని ఒకే పరీక్ష కేంద్రంలో పరీక్షలు రాశారు. ఆ తర్వాతి 2 ర్యాంకులు కూడా అదే పరీక్ష కేంద్రంలో పరీక్ష రాసిన విద్యార్థులకే వచ్చాయి. ఇది ఎలా సాధ్యమని అని అన్నారు, దీనిపైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని వివరణ కోరగా విద్యార్థులకు ఆలస్యంగా పరీక్ష మొదలైన కారణంగా 1563 విద్యార్థులకు మార్కులు కలిపామని విడ్డూరంగా సమాధానం చెబుతున్నదని అన్నారు, అంతేకాకుండా జూన్ 14 విడుదల చేస్తామన్న ఫలితాలు నాలుగో తారీఖున విడుదల చేశారని, అద నపు మార్కుల కేటాయింపు కూడా పారదర్శకంగా జరగలేదని గతంలో ఫలితాలు రాకముందు ఆన్సర్ కీ విడుదల చేసే సమయంలోనే ఏ ప్రశ్నకు, ఏ కారణంతో అదనపు మార్కులు ఇవ్వనుందో ఎన్‌టీఏ కానీ, లేదా ఇతర ఏ పరీక్ష నిర్వహించే సంస్థ అయినా స్పష్టత ఇచ్చే ది. "కానీ,ప్రశ్నించిన తర్వాతే, వారు వివరణ ఇచ్చారు కాబట్టి ఎన్‌టీఏ ఫలితాల పైన సమగ్ర విచారణ జరి పించి వైద్య విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు శివమ్ వర్మ నగర ఉపాధ్యక్షులు అక్షయ్ నాయకులు సాయి, ప్రతాప్, అల్తాఫ్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు వెచ్చించుంటే బాగుండేది : ఎమ్మెల్యే కోటంరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)
నా మీద సోషల్ మీడియాలో పోస్టింగ్స్పెట్టినా ఇంకానాకు మేలే జరుగుతుంది.నావ్యక్తిత్వాన్ని,నా కుటుంబాన్ని అసత్యాలతో చిత్రీకరించే దానికంటే ఆ మొత్తాన్ని రూరల్లో నిరుపేద విద్యార్థులకు ఖర్చు పెట్టి ఉంటే బాగుండేది. నాపైఅసత్యఆరోపణలతో వీడియోలుచేసినాకుటుంబసభ్యులకు పంపించారు. ఏది ఏమైనా నియోజకవర్గ ప్రజలునాపైఎంతో విశ్వాసంతో అదేవిధంగా తెలుగు దేశంపార్టీ రాష్ట్ర అభివృద్ధికిపాటు పడుతుంది అనే ఉద్దేశంతోనే ఈరోజునన్ను మూడవసారి తిరిగి గెలిపించారు అని శ్రీధర్ రెడ్డి అన్నారు.

పొగాకు రైతులకు అండ - ఇంటూరి నాగేశ్వరరావు

(మొదటి పేజీ తరువాయి)
దృష్టికి తీసుకువెళతామని నాగేశ్వరావు చెప్పారు. పంట సాగు పరిమితి విషయంలో రైతులందరూ పొగాకు బోర్డు సూచనలను తప్పక పాటించాలని అన్నారు. తనకు కూడా ఈ రంగంలో అనుభవం ఉందని, రైతుల కష్టాలు దగ్గరగా చూసానని ఎమ్మెల్యే గారు చెబుతూ... తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారికి ఏ సమస్య వచ్చినా తాను అండగా నిలబడతానని రైతులకు హామీ ఇచ్చారు. చివరగా వేలంకేంద్రం సూపరిం టెండెంట్ కే.రాజగోపాల్ ఆధ్వర్యంలో రైతులు, రైతు ప్రతినిధులు, కంపెనీ ప్రతినిధులు కలిసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని ఘనంగా సత్కరించారు.

ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర-అనంతసాగరం : అనంతసాగరం మండలంలో బుధ, గురువారాల్లో ఏపిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా ఉపాధ్యక్షుడు కరీంమొహిద్దిన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై ఏపీటీఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని సమస్యల పరిష్కార సాధనలో ముందుంటుందని, ఉన్నత పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీష్ మీడియం లు కొనసాగించాలని, 117 జీవో రద్దు చేయాలని మరియు ప్రభుత్వం సకాలంలో బకాయిలను చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రమణారెడ్డి ప్రధాన కార్యదర్శి మహబూబ్ బాషా మండల బాధ్యులు రియాజ్, తిరుపతిరెడ్డి, సందాని, కరీముల్లా, రవి, ముజీబ్, ప్రభుకుమార్,షఫీ, అంజిద్,బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పైలాన్‌కు మరమ్మత్తులు చేపట్టండి

విశాలాంధ్ర-అనంతసాగరం: ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అనంతసాగరం మండలంలోని సోమశిలకు త్వరలో రానున్న సందర్భంగా సోమశిల ప్రాజెక్టు వెంకటరమణారెడ్డి గురువారం ఎన్టీఆర్, వెంగళరావు, హై లెవెల్ కెనాల్ పైలాన్ పరిశీలించారు. పరిసర ప్రాంతాల్లోని కంపకారి చెట్లు, పిచ్చి చెట్లు ఎక్కువగా ఉండటంతో అవి తొలగించాలని, మరమ్మత్తులు చేపట్టాలని సోమశిల ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దశరథ రామిరెడ్డిని ఆయన ఆదేశించారు. మంత్రులు రాక విషయాన్ని మండల తెదేపా సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ యోగు పెంచలయ్యతో ఆయన చర్చించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్ర ప్రసాద్, జేఈ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

కమిషనర్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన వారిపై క్రిమినల్ కేసులు

సిపిఐ నగర కార్యదర్శి అరిగెల శాయి డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ సంతకాన్ని ఫోర్జరీ చేసిఅవినీతికి పాల్పడినవారిమీద క్రిమినల్ కేసులునమోదు చేయాలని భారతక మ్యూనిస్టుపార్టీ నగర సమితి ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టరును కలిసివినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగానగరసమితికార్యదర్శి అరిగెల శాయి మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలో నూతనముగా నిర్మిస్తున్న భవనాలకు సంబందించి పత్రాలు జారిలో జరిగిన అక్రమాల్లో కమిషనర్ సంతకాన్ని ఫోర్జరీచేసి అక్యూపెన్సీసర్టిఫికేట్ (ఓ.సి) లేకుండా మార్టిగేజ్ విడుదల చేయడం జరిగింది.అయితే శాఖ పరమైన విచారణ జరిపి ఏమీ లేవనితేల్చారు. అనంతరం విజిలెన్స్ తోవిచారణజరుపుతున్నట్లు వార్తలొస్తున్నాయి. ఏది ఏమైనా ముందు క్రిమినల్ కేసులు తప్పకుండా నమోదు చేయాలి, అనంతరం మీరు ఏ విధమైన విచారణ అయినా చేసుకోండి, లేకుంటే దీనిని ఎట్టి పరిస్థితుల్లో వదిలేప్రసక్తిలేదన్నారు.జాయింట్ కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందిస్తూ,నేను కమిషనర్ గారితో మాట్లాడి వారిమీద ముందు క్రిమినల్ కేసులు నమోదు చేయించమని రికామాండ్ చేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు వాటంబేటీ నాగేంద్ర, పి. లీలామోహన్, ముక్తియర్, వనజ, స్టాలిన్, చంద్ర, సతీష్, శ్రీనివాసులు, సన్ని, ప్రత్యూష్, సాయిలత తదితరులు పాల్గొన్నారు.

జనశక్తి ట్రేడ్ యూనియన్ సర్వ సభ్య సమావేశాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-జలదంకి: జనసేన పార్టీ కార్మిక యూనియన్ గా ఆవిర్భవించ బోతున్న జనశక్తి ట్రేడ్ యూనియన్ సర్వ సభ్య సమావేశం ఈ నెల 23న తిరుచానూరు లోని గాయత్రీ రెసిడెన్షియల్ లో నిర్వహించనున్నట్లువిద్యుత్ శాఖ జనశక్తి ట్రేడ్ యూనియన్ నాయకులు కొట్టే అయ్యప్ప తెలిపారు. విద్యుత్ శాఖ లో కాంట్రాక్ట్ బేసిస్ లో పని చేస్తున్న వారు ఈ కార్యక్రమం లో పాల్గొని యూనియన్ లో చేరాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం లో వివిధ పార్టీ లకు సంభందించి అనుబంద సంఘాలు ఉన్నాయని, జనసేన పార్టీ అనుబందం గా జనశక్తి విద్యుత్ ఎంప్లాయిస్ అండ్ కాంట్రాక్ట్ కార్మికుల ట్రేడ్ యూనియన్ ఆవిర్భవించడం సంతోషదాయకమన్నారు. ఈ నెల 23తేదీ ఆదివారం ఉదయం ఉదయం 10 గంటలకు తిరుచానూరు 2 వ వీధి లో ఉన్న గాయత్రీ రెసిడెన్షియల్ లో జరిగే కార్యక్రమానికి విద్యుత్ శాఖ లో పని చేస్తున్న యువకులు, ఉత్సాహ వంతులు అయిన ఉద్యోగులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నగరంలో అగ్నిప్రమాద దృశ్యమాలిక

విత్తనాలు పంపిణీ చేసిన వ్యవసాయ అధికారి

విశాలాంధ్ర - మనుబోలు: మనుబోలు మండలం పిడూరు గ్రామంలో పిల్లి పెసర విత్తనాలను రైతులకు గురువారం వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు 50 శాతం సబ్సిడీతో గ్రామంలో రైతులు పేరు నమోదు చేసుకున్న వారికి విత్తనాలు పంపిణీ చేసేమన్నారు. గ్రామంలో విత్తనాలు అవసరమైన మిగతా రైతులు కూడా రైతు భరోసా కేంద్రాల్లో పేర్లను ఆధార్ కార్డు తో నమోదు చేసుకొని వెంటనే విత్తనాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, టిడిపి నాయకులు వెంకట రమణారెడ్డి, అగ్రికల్చర్ అసిస్టెంట్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద ఘటనపై మంత్రి ఆనం దిగ్భ్రాంతి

బాధితుల్ని అన్ని విధాలా ఆదుకుంటాం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరంలోని రంగనాయకులపేట బర్మాషెల్ గుంటలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంపైరాష్ట్రదేవాదాయ శాఖ మంత్రి ఆనంరామనారాయణరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో14కుటుంబాలునిరాశ్రయులు కావడం,ప్రమాదంలో ఓ దివ్యాంగురాలు మృతి చెందడం చాలాబాధాకరమన్నారు.ప్రమాదంలో మృతి చెందిన దివ్యాంగురాలు కుటుంబాన్ని ఆదుకుంటామని, బాదిత కుటుంబాలకు తప్పకుండా అండగానిలుస్తామన్నారు.బాధితులనుఅన్నివిధాలాఆదుకుంటామని,ప్రభుత్వ పరంగా బాధితులకు ఇవ్వవలసిన సహాయం వెంటనే అందజేయాలని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణతో చర్చించి అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఆ కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

అయ్యప్ప ఆలయంలో ఎమ్మెల్యే మొక్కులు చెల్లింపు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కనిగిరి రోడ్డులోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సౌజన్య దంపతులను టిడిపి నేతలు ఉన్నం వీరాస్వామి, నలబోతుల మురళి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అంతకుముందు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం అదే ఆవరణలోని వినాయకుడు, శివాలయం, అయ్యప్పస్వామి, ఆంజనేయస్వామి ఆలయాల్లో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. తరువాత పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి స్వామివారికి 1,111 కొబ్బరికాయలు కొట్టారు.ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. తరువాత ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలోనూ ఎంఎల్ఏ ఇంటూరి నాగేశ్వరావు పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటూరికి అభినందనలు తెలిపిన సీఆర్ఎం టీచర్లు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందిన కందుకూరు యువ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ను కందుకూరు నియోజకవర్గం లోని ఐదు మండలాల సీఆర్ఎం టీచర్లు (సీఆర్పీలు పూర్వపు నామము) గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో కలిసి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువా కప్పి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఆర్ఎం టీచర్లు ఏవైనా సమస్యలుంటే నేరుగా తనను కలవచ్చునని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కందుకూరు, గుడ్లూరు, ఉలవపాడు, వలేటివారిపాలెం, లింగసముద్రం మండలాల సీఆర్ఎంటీచర్లు ఎం. వి రమణారెడ్డి, సుభానీ, ప్రసాదు, శివరామయ్య, ఆశీర్వాదం, శ్రీనివాసులు, కిరణ్, పురుషోత్తం, ప్రతిభ, అమూల్య, అరుణ, రవికుమార్, రాము, వెంగళరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టీకాతో క్షయ వ్యాధి నివారణ సాధ్యం

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక పట్టణంలోని బి.సి, కాలనీలో జరుగుతున్న అడల్ట్ బి.సి.జి,టీకాల కార్యక్రమాన్ని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విద్యాధికారి కలసపాటి. వెంకటసుబ్బయ్య గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక పాఠశాలలో కాలనీవాసులకు ఉపాధ్యాయులకు బీ.సీ.జి,టీకా ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీ.సీ.జీ, టీకాను సంవత్సరం లో పు పిల్లలకు వేయించాలని సూచించారు తద్వారా వారిలో క్షయ వ్యాధి రాకుండా నివారించగలమని అన్నారు .అదేవిధంగా పెద్దవారికి కూడా బీ.సీ.జీ,టీకా ఇవ్వడం వలన క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించగలమని తెలియజేశారు. ఈ టీకాకుకు అర్హులైన వారు1. 60 సంవత్సరాలు పైబడిన వారు,2. ఐదు సంవత్సరాల క్రితం టి.బి,వ్యాధి వచ్చి తగ్గిన వారు 3.బరువు తక్కువగా ఉన్నవారు .4.టీ.బీ వ్యాధిగ్రస్తుల ఇంటిలో ఉన్నవారు 5.షుగర్ వ్యాధిగ్రస్తులు 6.18 సంవత్సరాలు పైబడిన వారు 7.పొగ త్రాగేవారు తదితరులు. ఈ టీకా తీసుకోవాలని తెలియజేశారు ఈ టీకా తీసుకోవడం వలన ఎటువంటి దుష్పరిణామాలు లేవని తెలియజేశారు.అందువలన ప్రతి ఒక్కరూ స్పందించి

ఈటీ కాలను వేయించుకోవాలని తెలియజేశారు.ప్రతివారము గురువారము, సోమవారము ఈ టీకాలు వేయబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి టీ.బి యూనిట్ సూపర్వైజర్ భోగ్యం.వెంకటేశ్వర్లు, మురళి, ఏ.ఎన్.ఎం నూర్జహాన్ ప్రధానోపాధ్యాయులు ఎస్ కే అరాఫత్, ఉపాధ్యాయులు జమీర్, సాబియా సుల్తానా ,రఫీ, ఫయాజ్ ,ఆశా కార్యకర్త అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాత పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : పేదరికంతో ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదని మండల విద్యాశాఖ అధికారి కూనం సుబ్బారెడ్డి అన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొండముడుసు పాలెం లో 22 మంది విద్యార్థులకు అవసరమైన రాత పుస్తకాలు ,స్టేషనరి దాత మహేష్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది.. ప్రధానోపాధ్యాయులు దొరసిల మాల్యాద్రి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని అందులో భాగంగా నేను బడికి పోతా కార్యక్రమం ద్వారా బడి మధ్యలో మానేసిన పిల్లలను చేర్చుకోవడం జరుగుతుందని, పీఎం పోషణ గోరుముద్ద కార్యక్రమం ద్వారా విద్యార్థులకు రుచికరమైన మధ్యాహ్న భోజనం ఇస్తున్నారని, విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు అవసరమైన స్టూడెంట్ కిట్ ఇస్తున్నారని, పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమం ద్వారా పాఠశాలలు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్నాయని, తల్లికి వందనం కార్యక్రమం ద్వారా పాఠశాలలో చదివే ప్రతి బిడ్డకు ఆర్థిక భరోసా ఇస్తున్నారని తెలిపారు.. తల్లిదండ్రులు ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని తమ బిడ్డల బంగారు భవిష్యత్తుకు బాట వేయాలని కోరారు.. సర్పంచ్ కోటేశ్వరమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య అందిస్తున్నారని ఉపాధ్యాయులను అభినందించారు .ఉప సర్పంచ్ మహేష్ మాట్లాడుతూ ఈ పాఠశాల అభివృద్ధి కోసం తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు.. పాఠశాల మౌలిక వసతుల రూప కల్పనలో సహాయపడతానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కొండలరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

సాగరంలో నేను బడికి పోతాను కార్యక్రమం

విశాలాంధ్ర-అనంతసాగరం : అనంతసాగరం మండల కేంద్రంలో గురువారం ' ఈరోజు నేను బడికి పోతాను' అనే కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంపీడీవో అధ్యక్షతనఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలో ఉండే పంచాయతీ సెక్రటరీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, సిఆర్పిలు ఈ కార్యక్రమంలో పాల్గొని శుక్రవారం ఉదయం 10 గంటల లోపల డ్రాప్ ఔట్స్ డేటాను సేకరించవలసిందిగా అధికారులను కోరారు. అదేవిధంగా శనివారం లోపల పాఠశాల బయట ఉండే ప్రతి విద్యార్థిని పాఠశాలలో చేర్పించే బాధ్యత అందరము బాధ్యతగా తీసుకుందామని తీర్మానించడం అయినది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఈఓ 2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మండల అధికారులుఇతరులు పాల్గొన్నారు.

పాఠశాలలు తనిఖీ చేసిన డిప్యూటీ డిఇఓ ఎంవివి ప్రసాదరావు

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : కందుకూరులో ఆక్స్ వర్డ్ ప్రైవేటు పాఠశాలను కందుకూరు ఉప విద్యాశాఖ అధికారి ఎం వి వి ప్రసాదరావు మరియు మండల విద్యాశాఖ అధికారి కె సుబ్బారెడ్డి సందర్శించారు వారి యొక్క రికార్డులను పరిశీలించారు 12(1) సి కింద ఎంతమంది విద్యార్థులు చేరారు పరిశీలించారు మొదటి విడతగా 11 మంది రెండో విడతలో ఐదు మంది విద్యార్థులు చేరినట్లు యాజమాన్యం తెలియజేసింది. ప్రభుత్వ విధానాలను యాజమాన్యం తప్పకుండా ఆచరించాలని డివైఈవో కోరారు. యుడైస్ ప్లస్ ప్రోగ్రెషన్ పెండింగ్ లేకుండా చూడవలెనని ఆదేశించారు పాఠ్య పుస్తకాలు పాఠశాల విద్యార్థుల ఇండెంట్ లో ఐదు శాతం తప్పనిసరిగా ఆన్లైన్ పేమెంట్ ద్వారా అడ్వాన్స్ చెల్లించవలసి ఉంటుందని తరువాత కేటాయించిన పుస్తక విక్రయ కేంద్రంలో పుస్తకాలు కొనుగోలు చేయవచ్చని తెలియజేశారు కచ్చితంగా ఇండెంట్ ని ఐదు శాతం అన్ని పాఠశాలల వారు రైజ్ చేయాలని డివైఈవో కోరారు. ఫీజులు విషయంలో జీవో నెంబర్ వన్ అందరూ పాటించాలని ఫీజులు పట్టికని కార్యాలయం ముందు ఏర్పరచాలని తెలియజేశారు. కందుకూరు డివిజన్లోని అన్ని ప్రైవేటు పాఠశాలలను సందర్శిస్తానని ప్రభుత్వ విధివిధానాలు అమలు అవుతున్నాయో లేదో పరిశీలిస్తానని ఉప విద్యాశాఖ అధికారి అన్నారు. బడి ఈడు గల పిల్లలు ఏ షాపులో పనిచేయరాదని వారు పాఠశాలలో చదువుకోవాలని డ్రైవ్ ద్వారా ఎక్కడైనా పనిచేస్తున్న పిల్లలు ఉన్నట్లయితే లేబర్ కమిషనర్ ద్వారా నోటీసులు ఇస్తారని తెలియజేశారు.

విద్యార్థులకు పలకల పంపిణీ

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని చాకిచెర్ల పంచాయతీ సుబ్బరాయుడు సత్రం చెందిన నారిశెట్టి సాయి చరణ్ తాను చిన్నతనంలో చదువుకున్న పాఠశాలల విద్యార్థులకు అవసరమైన పలకలు పుస్తకాలు పంపిణీ చేశారు తన చిన్నతనంలో విద్యాబుద్ధులు నేర్పి గొప్ప స్థాయికి తీసుకెళ్లిన పాఠశాల పూర్వ వైభవం సంతరించుకునేలా విద్యార్థులకు ప్రోత్సాహకాలను తన తల్లిదండ్రులైన నారిశెట్టి మాల్యాద్రి అరుణ ల చేత విద్యార్థులకు పంపిణీ చేశారు విద్యార్థులు మరింత ఉన్నత చదువులు చదివి ప్రయోజకుడలు అయ్యేందుకు తమ వంతు కృషి ఎప్పుడు చేస్తామని విద్యా ప్రమాణాలు మెరుగుపరిచి తాము పుట్టిన గ్రామాన్ని మండలంలో ఒక గొప్ప విద్యా కేంద్రంగా నెలకొల్పేందుకు ఎవరు ప్రయత్నించిన తమ సహాయ సహకారాలు ఉంటాయని సందర్భంగా వారు తెలిపారు.

అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్‌ను పరిశీలించిన జేడీ రమేష్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు మండలంలోని మాచవరం ప్రాథమిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఈరోజు అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ (టీ బి) డాక్టర్ టి. రమేష్ ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబి కేసులను, ల్యాబ్ రికార్డులను పరిశీలించిన అనంతరం కొండముడుసు పాలెం మోపాడు సచివాలయంలో జరుగుతున్న బిసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆకస్మికంగా పరిశీలించారు.సచివాలయ పరిధిలో ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారు అలాగే ఆరు క్యాటగిరీలలో ఎంతమందికి వ్యాక్సిన్ వేశారో క్షుణ్ణంగా పరిశీలించారు . అర్హులైన లబ్ధిదారుల అందరికీ తగిన జాగ్రత్తలు తీసుకొని వ్యాక్సిన్ వేసేటట్లు చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ తోపాటు కందుకూరు ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ యం. ప్రియంవద, మాచవరం వైద్యాధికారిణి డాక్టర్ ఎస్.డి.జుబేరియా భాను ఎం పి హెచ్ ఈ ఓ షేక్ ఆరిఫుల్లా, ల్యాబ్ సూపర్వైజర్ శివాజీ , హెల్త్ సూపర్వైజర్ యం. శ్రీనివాసరావు మరియు ఏ. ఎన్. ఎమ్. లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేను బడికి పోతా ర్యాలీ

విశాలాంధ్ర-ముత్తుకూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నేను బడికి పోతా కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. బడి వయసు కలిగిన ప్రతి పిల్లవాడు ఏదో ఒక తరగతులు తప్పనిసరిగా చదువు కోవాలని ఎంఈఓ లు మధుసూదన్, హేమ సుందర్ లు తెలి పారు. డ్రాప్స్ ఔట్స్ ఉండకూడదని, ప్రతి ఒక్కరూ చదువ ుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా తెలియ జేశామన్నారు. ముత్తుకూరు ఈదురు ఈశ్వరమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసి, ఐటీడీఏ ఏ ఎం ఓ, ఏ ఎల్ ఎస్ సి ఓ. సీఎంఓ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారి వైద్య ఖర్చులకు రూ.60,000

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణంలోని పోతురాజు మిట్ట కీ చెందిన చిన్నారి షేక్ ఆర్మన్ లివర్ ఇన్ఫెక్షన్ కు గురై విజయవాడ రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నా విషయం తెలిసిందే మానవతతో ఆలోచించి మధిర బ్రహ్మరూప్, నూరు మొహమ్మద్, సయ్యద్ షాకీర్,శానంపూడి మహేష్, ఇమ్రాన్ వారి స్నేహితులు సహకారంతో చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం 60,000రూ ఆర్థిక సహాయాన్ని చిన్నారి ఇంటికి వెళ్లి స్వయంగా చిన్నారి తాత సలీం కి అందించడం జరిగింది.

ఉచిత విద్యను అందించడం సంతోషం - ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు: విపిఆర్‌పాఠశాల ద్వారా వందలాదిమంది నిరుపేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతోఉచితవిద్యనుఅందించడంచాలా సంతోషాన్ని స్తుందని విపిఆర్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్, కోవూరుఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. 2024-2025విద్యా సంవత్సరంసందర్భంగావిపిఆర్ విద్యపాఠశాలలో ఉచిత ˇవిద్య నభ్యసిస్తున్న విద్యార్థులకు విద్యాసామాగ్రి కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ముందుగా పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, అధ్యాపక సిబ్బంది ఘనస్వాగతంపలికారు. అనంతరం ఆమెవిద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విపిఆర్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విపిఆర్ పాఠశాల ద్వారా వందలాదిమంది నిరుపేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతోకూడిన విద్యను అందించడం ఎంపీవేమిరెడ్డిప్రభాకర్‌రెడ్డికి, తనకుచాలాసంతోషంగా ఉంటుందన్నారు. పాఠశాల ఆవరణలోకి వస్తేనే తమకు ఉన్న ఒత్తిడి అంతా మర్చిపోతామన్నారు.విపిఆర్ పాఠశాలలోచదువుకున్నవిద్యార్థులు ఉత్తమఫలితాలు సాధించడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఇటీవల 10వ తరగతి ఫలితాల్లో 30 మంది పరీక్షలు రాస్తే 100 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు.వారిలో27 మంది విద్యార్థులు 500 మార్కులకుపైగా సాధించడంగర్వంగా ఉందన్నారు. పాఠశాలలో చదివే విద్యార్థులపై వారి తల్లిదండ్రులుకూడా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఈ సందర్భంగా సూచించారు. విద్యార్థులు ఉత్తమ పౌరులుగాదేశానికి మంచి సేవలు అందించాలంటే క్రమశిక్షణ చాలా అవసరమన్నారు. ఈ సందర్భంగా నూతనంగా6 వ తరగతికి ఎంపికైన విద్యార్థులకు,వారితల్లిదండ్రులకు శుభాకాంక్షలుతెలిపారు.

పాఠశాలలో ఇంకా మెరుగైనవసతులుకల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులకు బ్యాగులు, షూస్,యూనిఫాం, ఇతరవిద్యాసామాగ్రితో కూడిన కిట్లను అందించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, పాఠశాలఅధ్యాపక, అధ్యాపకేతరసిబ్బంది, విద్యార్థులు వారితల్లిదండ్రులుతదితరులు పాల్గొన్నారు.

టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల విజయదుందుభి

విశాలాంధ్ర - కందుకూరు రూరల్:ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డిగ్రీ ఐదవ సెమిస్టర్ బిఏ మరియు బీకాం కంప్యూటర్ పరీక్ష ఫలితాల్లో టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కందుకూరు విద్యార్థినీ విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించారు. కామర్స్ విభాగంలో మూడు పేపర్లలో 100% ఫలితాలు మూడు పేపర్లలో 97% ఫలితాలు సాధించారు. మేనేజ్మెంట్ అకౌంటెన్సీ పేపర్లో జే .సుస్మిత, ఎన్ .బాల నరసమ్మ 92/100 సాధించారు. సర్వీస్ మార్కెటింగ్ పేపర్లో కే. త్రివేణి 95/100 తెచ్చుకోవడం జరిగింది. బీ కామ్ కంప్యూటర్ అప్లికేషన్స్ లో ఈ- కామర్స్, ఆర్టిజిఎస్ పేపర్లలో 97% మంది ఉత్తీర్ణులయ్యారు. కంప్యూటర్ అప్లికేషన్ పేపర్లో కే. త్రివేణి 91/100 మార్కులు సాధించడం జరిగింది. స్పెషల్ ఇంగ్లీషులో ఆరో పేపర్లో 100% ఏడో పేపర్లో 95 శాతం ఉతీర్ణులయ్యారు. జి .మౌనిక 90/100 మార్కులు సాధించారు. చరిత్రలో ఆరవ పేపర్ 100% ఏడో పేపర్ 90% ఉత్తీర్ల య్యారు. ఎస్ .కరీముల్లా మరియు డి. ధనుంజయ్ 92/100 మార్కులు సాధించారు. పొలిటికల్ సైన్స్ లో 6 ,7 పేపర్లలో 90 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది. ఆలూరి ప్రవల్లిక మరియు జి. మౌనిక 90/100 మార్కులు సాధించారు. స్పెషల్ తెలుగు నందు ఆరో పేపర్ మరియు ఏడో పేపర్ నందు 100% ఉత్తీర్ణత సాధించడం జరిగింది. అర్థశాస్త్రం నందు రెండు పేపర్లలోనూ 100% ఉత్తీర్ణత సాధించారు. బి. నరేంద్ర 90/100 మార్కులు సాధించడం జరిగింది. టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పేద మరియు మధ్య తరగతి విద్యార్థులకు మెరుగైన విద్యనందిస్తూ వారికి బంగారు భవిష్యత్తును అందిస్తుంది. కేవలం చదువులోనే కాకుండా ఉపాధి అవకాశాలలో శిక్షణ ఇవ్వడంలో, విద్యార్థినీ విద్యార్థులు తమ కాళ్ళ మీద నిలబడి, ఆత్మీయ విశ్వాసంతో వ్యవహరించే పౌరులుగా తయారు చేయడంలో ముందుంటారనీ, రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ న్యాక్ %ూ%ం గ్రేడు సాధించి, త్వరలో స్వయం ప్రతిపత్తి (అటానమస్) హెూదా వైపు అడుగిడ బోతున్నదని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ తెలియజేశారు. పరిసర ప్రాంత విద్యార్థినీ విద్యార్థులు టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరి తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. 2024-25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనవని తెలియజేశారు.

పాఠశాల తనిఖీచేసిన ఎంఈఓ

విశాలాంధ్ర-ఉదయగిరి: మండల పరిధిలోని కుర్రపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను స్థానిక మండల విద్యాధికారి తోట శ్రీనివాసులు గురువారం తనిఖీ చేశారు పాఠశాలలో మనబడి నాడు నేడు కార్యక్రమంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు నూతన టాయిలెట్స్ నిర్మాణము, పార్కింగ్ టైల్స్, ఎలక్ట్రిఫికేషన్, తరగతి గదుల యందు టైల్స్ నిర్మాణము, పాఠశాల ముఖద్వారపు గేట్స్, ప్రహరీ గోడలు పూర్తి అయినందున పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని తోట సుభాషిని అభినందించారు.

నెల్లూరులో యదేచ్ఛగా గోవధ

ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు

బిజెపి సీనియర్ నాయకులు మిడతల రమేష్ ఆగ్రహం

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : నెల్లూరులో గోవులను యదేచ్ఛగా వధిస్తున్నారని బిజెపి సీనియర్ నాయకులు మిడతల రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన నెల్లూరులో విలేకరులతో మాట్లాడారు. ఇటీవల ఇతర ప్రాంతాల నుంచి సుమారు రెండువేల కు పైగా ఆవులను నెల్లూరుకు తరలించి వధించి గోమాంసం వెక్రయించారని తెలిపారు. గో హత్య నిరోధక చట్టం నెల్లూరులో అమలు కాలేదని అన్నారు. నెల్లూరు కార్పొరేషన్ అధికారులు వెటర్నరీ అధికారుల పర్యవేక్షణ నామమాత్రంగా మారిందని తరిమెత్తారు. గో హత్యలపై వచ్చిన ఫిర్యాదులను కూడా అధికారులు పట్టించుకోలేదని విమర్శించారు. గో హత్యలతో గోమాతల ప్రేమికుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బక్రీద్ కి ముందు సమీక్షల నిర్వహించిన అధికారులు అధికారికంగా ఎన్ని వందల ఆవులు వధింపబడ్డాయో ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

యోగ ఆరోగ్య దివ్య ఔషధం

- నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం

విశాలాంధ్ర- కొండాపురం: ప్రపంచ మానవాళికి భారతదేశం అందించిన అద్భుతాలలో యోగ ఒకటి. మనిషి మానసిక ప్రశాంతతకు, శారీరక దారుఢ్యానికి, ఆరోగ్యానికి యోగ ఎంతో ఉపయోగకరం. మన మనసును, శరీరాన్ని ఏకత్వం చేసి మనకు ఆధ్యాత్మిక భాగ్యం కలిగించేది యోగ. 2014 సెప్టెంబర్ 27న మన ప్రధాని నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితిలో యోగా దినోత్సవం ప్రతిపాదన చేశారు. దీనికి 193 దేశాల మద్దతు లభించడంతో ఏటా జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఉత్తరార్థ గోళంలో అత్యధిక పగటి సమయం ఉండే రోజు కూడా ఇదే. కరోనా అనంతరం ప్రతి ఒక్కరికి ఆరోగ్యం పై శ్రద్ధ పెరిగింది. దీంతో పట్టణం, పల్లె తేడా లేకుండా ప్రతి ఒక్కరూ యోగ సాధనకు ప్రాధాన్యత ఇస్తున్నారు. నేడు పిల్లలు, యువత, పెద్దలు అనే వయో భేదం లేకుండా అందరూ యోగ సాధన చేస్తున్నారు. ప్రతి పట్టణంలోనూ యోగ శిక్షకులు ఉన్నారు. ఉదయపు నడక, సూక్ష్మ వ్యాయామాలు, ఆసనాలు, సూర్య నమస్కారాలు, ధ్యానం వంటివి ఎవరికి తగిన రీతిలో వారు సాధన చేస్తున్నారు. ఒత్తిడిని తగ్గించడానికి, జ్ఞాపకశక్తి మెరుగుదలకు, రక్త ప్రసరణ బాగా సాగడానికి, ఊపిరితిత్తుల పనితీరు మెరుగుదలకు యోగ ఎంతగానో ఉపయోగపడుతుంది. దైనందిన జీవితంలో యోగ సాధన ఒక భాగం కావాలని ప్రపంచవ్యాప్తంగా వైద్యులు సూచిస్తున్నారు.